క్లుప్తంగా

రాజకీయాల్లో ఆర్యవైశ్యులకు స్థానం



సమావేశంలో మాట్లాడుతున్న వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మహేష్

పార్వతీపురం టౌన్: రాజకీయాల్లో ఆర్యవైశ్యులకు స్థానం కల్పించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని మున్సిపల్ వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేష్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో జరిగిన వాసవి క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయంలో ఆర్యవైశ్యులకు స్థానం కల్పించారని, రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని వైఎస్సార్‌సీపీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సతీష్, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెపటైటిస్ బి పట్ల అవగాహన కల్పించాలి

- కలెక్టర్ నిషాంత్‌కుమార్



పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు

పార్వతీపురం: హెపటైటిస్ బి పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ నిషాంత్‌కుమార్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం హెపటైటిస్ బి పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.జగన్నాథరావు, జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారిణి డాక్టర్ బి.వాగ్దేవి, ఆర్‌బీఎస్‌కే పీఓ డాక్టర్ ధవళ భాస్కరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ పార్వతి, డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్, సీతంపేట ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్‌డీ నాగరాజు

సాలూరు: పట్టణంలోని డంపింగ్ యార్డును, మున్సిపల్ రిసోర్స్ పార్కును మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు మంగళవారం పరిశీలించారు. కమిషనర్‌కు పలు ఆదేశాలు జారీ చేశారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా వేయడం, వాటిని ఆదాయ వనరులుగా మార్చడం, ప్రతి ఇంటి నుంచి పూర్తి స్థాయిలో చెత్త సేకరణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట కమిషనర్ శంకరరావు తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి గాయాలు

పాలకొండ రూరల్: నక్కలపేటలో భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు భవనం పైనుంచి జారి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. రేగిడి మండలం మజ్జిరాముడుపేటకు చెందిన వెంకటరమణ మంగళవారం శ్లాబుపై ఉన్న వ్యర్థాలను తొలగిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని పాలకొండ ఏరియా ఆస్పత్రికి తలరించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

రెండు ఆటోలు సీజ్



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్సై శివప్రసాద్

పాలకొండ రూరల్: నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై చర్యలు తప్పవని ఎస్సై బి.శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని సీతంపేట, విశాఖ, వీరఘట్టం రహదారుల్లో మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులపై అపరాధ రుసుం విధించారు. అధిక లోడుతో వెళ్తున్న రెండు ఆటోలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలి

- అదే ప్రభుత్వ లక్ష్యం
- గృహ సారథులకు పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేకశిక్షణ
- ఎమ్మెల్యే అలజంగి జోగారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల పరిధిలో వైఎస్సార్‌సీపీ ఇటీవల సచివాలయం కన్వీనర్లను నియమించిందని, ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ప్రతి వలంటీర్ పరిధిలో ఇద్దరు గృహ సారథులను నియమించిన సందర్భంగా మంగళవారం రెండవ విడతగా మండలంలోని తాళ్లబురిడి గ్రామంలో 10 గ్రామ సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు గృహ సారథులతో కలిసి 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించి వారికి భవిష్యత్ కార్యాచరణపై తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా నియమితులైన వార్డు సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులతో కలిసి శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈనెల 11వ తేదీన నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా ప్రారంభం కానున్న 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ద్వారా గృహ సారథులంతా సచివాలయం కన్వీనర్లు, వలంటీర్ల సహాయంతో తమ పరిధిలో గల ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరించి గత ప్రభుత్వం మోసగించిన విధానం, ప్రస్తుత మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి వివరించి వారి అనుమతితో డోర్ స్టిక్కర్, మొబైల్ స్టిక్కర్ అంటించే బాధ్యత మీరంతా తీసుకుని పార్టీని ప్రజల్లోకి మరింత చేరువ చేయాల్సిన బాధ్యత మీతో పాటు మనందరిపై ఉందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకురాలు శోభా హైమావతి

సమష్టిగా కృషి చేద్దాం

కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకురాలు శోభా హైమావతి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి సమష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గృహ సారథులంతా సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు సహాయంతో వారి పరిధిలో గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథరావు, పూడు శంకరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, జేసీఎస్ కన్వీనర్ బి.వాసుదేవరావు, ఆత్మ చైర్మన్ ఎంట్రాపు తిరుపతి రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా అడుగులు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు



రిబ్బన్ కట్ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. మండలంలోని తాళ్లబురిడి గ్రామంలో రూ.64 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రూ.42 లక్షల వ్యయంతో సచివాలయం, రూ.21.80 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రాన్ని ప్రజల సౌకర్యార్థం నిర్మించామని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా గ్రామాల్లో రూ.కోట్లు వెచ్చించి జాతి సంపదను సృష్టించి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి ప్రభుత్వంతో అనుసంధానం చేసి ప్రభుత్వ పథకాల నగదు నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథరావు, పూడు శంకర్రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరమేష్, బొంగు చిట్టిరాజు, జేసీఎస్ కన్వీనర్ బి.వాసుదేవరావు, ఆత్మ చైర్మన్ ఎంట్రాపు తిరుపతి రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయాలి



మధ్యాహ్నభోజన వంటరుచులను చూస్తున్న తహసీల్దార్ ఎన్వీ రమణ

సీతానగరం: ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రకటించిన మెనూ ప్రకారం పాఠశాలల్లో విద్యార్థులకు నిబంధనలకు లోబడి అమలు చేయాలని తహసీల్దార్ ఎన్వీరమణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యవంతమైన ఆహారంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన దినసరి మెనూను విధిగా అమలు చేయాలన్నారు. అంతకుముందు నిర్వాహకులు వండిన వంటలను తహసీల్దార్ రుచి చూసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజనపథకం ఏవిధంగా అమలవుతోందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఐ. ప్రసన్నలక్ష్మి, ఆర్‌ఐ పి.కరుణాకర్, వీఆర్వోలు కుమారస్వామి, సింహాచలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి అభిలాష్

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని తాడికొండ పీహెచ్‌సీ పరిధి మండ గ్రామంలోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో మంగళవారం వైద్యాధికారి పైల అభిలాష్, 104 అంబులెన్స్ వైద్యాధికారి జి.ప్రభాకరరావు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. విజయనగరం వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆప్తాలమిక్ అసిస్టెంట్ బి.శంకరరావు సుమారు వంద మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 19 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నిమ్మక హైమావతి మాట్లాడుతూ.. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం సంతోషదాయకమన్నారు. శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, వైద్య సిబ్బంది ఎస్.రత్నప్రసాద్, కాంచన, సుజాత, నాగమణ, అల్లమ్మి, సత్యవతి సేవలందించారు.

ఉచిత ఉపకరణాల కోసం ఎంపిక



భవిత కేంద్రంలో అందిస్తున్న సేవలను వివరిస్తున్న సిబ్బంది

కురుపాం: మండల కేంద్రంలోని భవిత కేంద్రం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు భవిత కేంద్రంలో విద్య, ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నామని, ఈ సేవలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి 65 మంది హాజరుకాగా.. 52 మందిని ఉపకరణాల కోసం ఎంపిక చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ పి.భానుమూర్తి తెలిపారు.

ఆటో కార్మికుల నిరసన



నిరసన తెలియజేస్తున్న ఆటో కార్మికులు

పాలకొండ: కార్మికుల పట్ల కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు పిలుపునిచ్చారు. ఆటో అండ్ ట్రాన్స్‌పోర్టు యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ సంస్థలు వాహన ఇన్సూరెన్స్‌ను 20 శాతం పెంచుకునేలా రవాణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ప్రతినిధులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హెల్మెట్ తప్పనిసరి

గుమ్మలక్ష్మీపురం: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎల్విన్‌పేట సీఐ సత్యనారాయణ అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలపై సిబ్బందితో కలిసి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎల్విన్‌పేట జంక్షన్ వద్ద హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనచోదకులకు సీట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డుభద్రత నిబంధనలు పాటించాలని కోరారు. ఎస్సై షణ్ముఖరావు, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీశంకరరావు తదితరులున్నారు.

బావుల ఆక్రమణపై విచారణ



సతివాడలో బావుల ఆక్రమణలపై ఆరా తీస్తున్న డీఎల్‌పీఓ

భామిని: మండలంలోని సతివాడ, కొరమ గ్రామాల్లో పాలకొండ డీఎల్‌పీఓ జె.రామప్రసాదరావు మంగళవారం పర్యటించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పందనలో తాగునీటి బావుల ఆక్రమణలపై పవులురు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రస్తుతం తాగునీటి కోసం బావులను వినియోగించకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ పరిధిలోని బావులను ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ నిధులతో వాటిని బాగు చేయించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట కోసలి కార్యదర్శి ఎం.మహేంద్రకుమార్, జి.భవానీశంకర్, వీఆర్‌ఓలు పి.వినోద్‌కుమార్, లక్ష్మీనారాయణ, వీఈఏలు ఉన్నారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

సీతంపేట: స్థానిక కేజీబీవీలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంప్ కార్యాలయాన్ని డీఎల్‌డీఓ గోపాలకృష్ణ మంగళవారం సందర్శించారు. ఇప్పటి వరకు ఎన్ని ఆధార్ కార్డులు అప్‌డేట్ చేశారని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. ఆధార్ అప్‌డేషన్‌ను వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ కె.గీతాంజలి ఉన్నారు.

రికార్డుల పరిశీలన

కురుపాం: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను సెక్టోరియల్ అధికారులు ఏపీఓ హరిప్రసాద్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చొక్కాపు శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల దినచర్య డైరీని, లెసన్ ప్లాన్స్, విద్యార్థుల హాజరు, సిలబస్ ఎంత వరకు పూర్తయింది తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

పాఠశాలల పర్యవేక్షణకు స్పెషలాఫీసర్లు

సీతంపేట: మరికొద్ది రోజుల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు తరగతుల నిర్వహణను పర్యవేక్షించేందుకు స్పెషలాఫీసర్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐటీడీఏ పీఓలు, డీడీలు, ఏటీడబ్ల్యూఓ, ఎంపీడీఓ, తహసీల్దార్, ఐసీడీఎస్ పీఓలు, ఇంజినీరింగ్ అధికారులు, అటవీశాఖ, జీసీసీ అధికారులను స్పెషలాఫీసర్లుగా నియమించారు. జెడ్పీ, సోషల్ వెల్ఫేర్, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ తదితర మేనేజ్‌మెంట్ పరిధిలో ఉన్న 178 హైస్కూల్స్‌లో విద్యార్థుల చదువులను వీరు పర్యవేక్షిస్తారు. పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన సలహాలు, సూచనలను సబ్జెక్టు టీచర్లు, విద్యార్థులకు అందిస్తారు.

దివ్యాంగులకు అండగా సీఎం జగన్



దివ్యాంగులకు చెక్కులు అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: రాష్ట్రంలో దివ్యాంగుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబర్చి వారికి అండగా నిలుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో 8 మంది దివ్యాంగులకు రూ.22 లక్షల ఎన్‌హెచ్‌ఎఫ్‌డీసీ రుణాల చెక్కులను మంగళవారం పట్టణంలో తన గృహంలో అందించారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ లబ్ధిదారులైన దివ్యాంగులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. చిరు వ్యాపారాల నిమిత్తం సుమారు కోటి రుపాయల రుణాలు ఇవ్వనున్నామని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం అందించనున్నదని, ఆ వాహనాలు ఇప్పటికే జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగుల సహాయ సంస్థ జిల్లా ఏడీ కిరణ్‌కుమార్, నీడ్ డైరెక్టర్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఏపీఎస్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్

సీతానగరం: బినామీ అడ్మిషన్లతో మండలకేంద్రంలో నడుపుతున్న గాయత్రి ఒకేషనల్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏపీఎస్ జేఏసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సాయి కిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా అడ్మిషన్లు చేస్తున్నారని, కాలేజీ యాజమాన్యం అధ్యాపకులను నియమించకుండా వేలల్లో ఫీజులు వసూలు చేస్తోందని ఆరోపించారు. అలాగే కాలేజీకి వచ్చిన విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడానికి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం తగదన్నారు. ఈ విషయమై ఉన్నతవిద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అప్పటికీ స్పందించని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించే వరకూ ఆందోళన ఉధృతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌చార్జి కార్తికేయ, మండ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

అందరం సమష్టిగా పనిచేద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- గృహసారథుల శిక్షణలో ఎమ్మెల్యే జోగారావు

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో 2024 లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టడానికి కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం మనందరిపై ఉందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్టీ నియోజక వర్గ పరిశీలకురాలు శోభా హైమావతి అన్నారు. ఈ మేరకు మంగవారం మండలంలోని బూర్జలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నవరత్నాలు పథకాల్లో ఇప్పటికే 95.5 శాతం హామీలను అమలు చేసినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరికీ లభించని గౌరవం వలంటీర్లకు దక్కిందని అలాంటి మీరంతా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేలా ప్రజల్లో జగనన్నకు మరింత ఆదరణ పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వలంటీర్లతో కలిసి గృహసారథులు ఇంటింటికి వివరించాలని, ఏమైనా సమస్యలుంటే గృహసారథులు లిఖిత పూర్వకంగా తీసుకుని మండల గృహసారథుల కన్వీనర్‌కు తెలియ జేయాలని కోరారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా నూతనంగా నియమితులైన గృహసారథులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రమణమ్మ, జెడ్పీటీసీ ఎం బాబ్జీ, వ్యవసాయసలహా మండలి చైర్మన్ వి.నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, స్థానిక సర్పంచ్ జి దాసు, ఎంపీటీసీ జి. చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో ఇమ్యునైజేషన్ మందులు వేయాలి



మాట్లాడుతున్న డీఐఓ డాక్టర్ టి. జగన్మోహనరావు

సీతానగరం: వైద్యాధికారుల పర్యవేక్షణలో వ్యాధినిరోధక టీకా మందులు సకాలంలో చిన్నారులకు వైద్యసిబ్బంది వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ (డీఐఓ) టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఆర్‌సీహెచ్ ఆస్పత్రిలో ఆశాడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ టి.జగన్మోహనరావు మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆశావర్కర్లకు ఇచ్చిన మొబైల్ (ఈ ఆశా యాప్)ను వినియోగించి క్షేత్రస్థాయిలో చేపట్టే ఆరోగ్య కార్యక్రమాలను నిక్షిప్తం చేయాలని కోరారు. ముఖ్యమంగా హై రిస్క్ గర్భిణులు, నవజాత గృహాల సందర్శన ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు. ఆశ కార్యకర్తలకు ఇచ్చిన కిట్‌లను వినియోగించి ఆరోగ్య లక్షణాలను గుర్తించిన వైద్యాధికారులకు నివేదిక సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఎంఓ యోగీశ్వరరారెడ్డి, సూపరువైజర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు చదువుల్లో రాణించాలి



కేజీబీవీలో ఆహార నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

కురుపాం: బాలికలకు ప్రభుత్వం అనేక వసతులను కల్పిస్తోందని, విద్యార్థినులు వాటిని సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని ఎఫ్‌ఏఓ కర్రి జోగినాయుడు, ఏజీసీడీఓ రోజారమణి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, ఏపీ ఆదర్శ పాఠశాలలను మంగళవారం వారు సందర్శించారు. కేజీబీవీలో ఇటీవల చేపట్టిన నాడు–నేడు పనులకు సంబంధించిన రికార్డులు, పాఠశాల నిర్వహణ రికార్డులు, నిత్యావసర సరుకుల నిల్వలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. వారి వెంట ఎస్‌ఓ కిరణ్‌కుమారి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

కొండాపురంలో 'ఫ్యామిలీ డాక్టర్'



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ వెన్నెల

పాలకొండ: మండలంలోని కొండాపురం గ్రామంలో మంగళవారం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నవరం పీహెచ్‌సీ వైద్యాధికారి వెన్నెల ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గ్రామంలో 120 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అవసరమైన వారికి ఉచితంగా అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిని గుర్తించి వైద్య సేవలందించారు. ఎంఎల్‌హెచ్‌పీ ఎస్.దేవి, ఏఎన్‌ఎం కుమారి, పీహెచ్‌సీ సిబ్బంది ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.